
# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 28 | జూలై | 2023 | పేజీలు : 8

## వర్ష పరిస్థితులను సమీక్షించిన కెటిఆర్

### క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు



రాజన్న సిరిసిల్ల, జులై 27 (మనం న్యూస్) : భారీ వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ అలర్ట్ గా ఉండాలని మంత్రి కెటిఆర్ జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అధిక వర్షాలు, వరదల పరిస్థితులపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉంటూ రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సిరిసిల్ల పట్టణంపైన ఉన్న చిన్న బోనాల చెరువు తెగడం వలన పట్టణంలోని ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అవసరమయితే సహాయక చర్యలకు యంత్రాలను హైద్రాబాద్ నుంచి పంపిస్తామని తెలిపారు. అలాగే ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలోనే ఉండి సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు.






# జల ప్రళయం

- భారీ వర్షాలకు వణుకుతోన్న ఊర్లు
- మత్తడి దూకుతోన్న చెరువులు, కుంటలు
- నిండు కుండల్లా జలాశయాలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక ప్రాంతాలకు నిలిచిపోయిన రాకపోకలు







కరీంనగర్ బ్యూరో, జులై 27 (మనం న్యూస్): నిరాటంకంగా కురుస్తోన్న వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన మొదటి నెల రోజుల పాటు జాడ లేని వానలు ఒకే సారి విరుచుకుపడ్డట్లుగా గత వారం రోజులుగా నిరాటంకంగా కురుస్తుండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. చెరువులు, కుంటలు మత్తడి దూకుతూ వివిధ గ్రామాలు, పట్టణాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని మిగతా 2లో..



## ఎల్ఎండి గేట్లు ఎత్తివేత

### దిగువకు నీటి విడుదల

2 లో

## రానున్న 24గంటలు అప్రమత్తంగా ఉండాలి

### గ్రామస్థాయి అధికారులు గ్రామాల్లోనే రాత్రి బస చేయాలి

కరీంనగర్ కలెక్టర్ బి. గోపి



3 లో

## నాలాల కబ్జాల వల్లే సిరిసిల్ల నీటమునిగింది

### ఆక్రమణలపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలి

### బిజెపి ప్రధాన కార్యదర్శి కైలాస్ సిరస్వాల్



రాజన్న సిరిసిల్ల, జులై 27, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలో కబ్జాలకు గురైన నాళాలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని సిరిసిల్ల బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలాస్ సిరస్వాల్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల పాటుగా కురుస్తున్న వర్షానికి సిరిసిల్ల పట్టణం జలదిగ్బంధంలో చిక్కుకుందని, దీనికి కారణం భూ కబ్జాదారులు నాళాలు కబ్జా చేయడం వల్లేనని మండిపడ్డారు. చెరువుల నుండి నీరు మత్తడి దూకి, ఆ నాళాల ద్వారా ఇంకో చెరువు, ఆ చెరువు నుండి మళ్లీ నాలల ద్వారా సిరిసిల్ల వాగులోకి నీరు పోవడానికి దారి ఉండేదన్నారు. ఆ నాలాల కబ్జాల వల్ల నీరు రోడ్లపైకి వచ్చి లోతట్టు ప్రాంతమైనటువంటి ప్రాంతాలలో ఉన్న ఇండ్లలో నీరు ప్రవహించి, ఆ ఇండ్లు నీట మునుగుతున్నాయన్నారు. అలా జరగడం ద్వారా ప్రజలకు తిండి తిప్పలు లేకుండా రాత్రి నిద్రలేకుండా గడుపుతున్నారన్నారు. వారి ఇండ్లలోని విలువైన వస్తువులను నష్టపోతున్నారని, దీనికి ముఖ్య కారణం నాళాల కబ్జాలేనని తెలిపారు. ఈ నాళాల కబ్జాలపై మున్సిపల్ అధికారులకు గతంలో చాలా సార్లు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని, మున్సిపల్ కౌన్సిల్, మున్సిపల్ అధికారులు ఇట్టి విషయంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు కళ్ళు తెరుచుకొని, కబ్జాలకు గురైన నాళాలపై దృష్టి సారించి, ఆ నాలాలను పునర్నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. సొంత నియోజకవర్గంలో కేటీఆర్ ఎమ్మెల్యేగా గెలవకముందు ఇంతకంటే భారీ వర్షాలు పడ్డప్పటికీ సిరిసిల్ల పరిస్థితి ఈ రకంగా మారలేదని అన్నారు. సిరిసిల్ల పరిస్థితి ఈ రకంగా మారడానికి గల కారణం నాళాలు కబ్జాలకు గురి కావడమే అని, అధికార పార్టీ అండదండలతో భూకబ్జాదారులు నాళాలను కబ్జాలు చేసి, వాటిపై ఇండ్ల నిర్మాణం చేయడం వల్ల వర్షాకాలంలో వర్షపు నీళ్లు రోడ్లపైకి వచ్చి సిరిసిల్ల పట్టణం నీట మునుగుతుందన్నారు. మంత్రి కేటీఆర్ తన సొంత నియోజకవర్గంపైన పట్టింపు లేదన్నారు. ఇప్పటికైనా కెటిఆర్, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని, సిరిసిల్లను జలదిగ్బంధం నుండి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మొహర్రం ఉత్సవాలలో పాల్గొన్న సర్పంచ్



రామగిరి,జూలై 27 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పీరీల ఉత్సవాలలో కుటుంబ సభ్యులతో పాల్గొన్న సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,గ్రామంలోని ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చల్లగా చూడాలని ఆమె మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కెక్కర్ల రాములు,కెక్కర్ల సమ్మయ్య,ధర్మల సంజీవ్‌కుమార్ ,బండి సాయి కుమార్,లింగాల వినోద్ కుమార్,సాగర్ల శ్రీకాంత్,కండె గట్టయ్య, ఉడుత మల్లయ్య,కెక్కర్ల నగేష్,రేగల్లా కుమార్,ఫజల్ భాయ్,పల్లె తిరుమల్‌రావు,తదతరులు పాల్గొన్నారు.

## ఎల్ఎండి గేట్లు ఎత్తివేత



తిమ్మాపూర్, జులై 27 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోయర్ మానేరు డ్యాంలోకి భారీగా వరద నీరు చేరడంతో గురువారం సాయంత్రం మంత్రి గంగుల కమలా కర్ చేతుల మీదుగా ఆరు గేట్లు ఎత్తారు. అనంతరం ఇన్ ఫ్లో అధికం కావడంతో మరో ఆరు గేట్లను ఎత్తి మొత్తం 12 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. నీటి ప్రవాహాన్ని బట్టి అవసరమైన పక్షంలో మరిన్ని గేట్లను ఎత్తనున్నట్లు ఎల్ఎండి ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

# జల ప్రళయం

మొదటి పేజీ తరువాయి..

మిడ్ మానేరు, లోయర్ మానేరు జలాశయాలు నిండుకుండల్లా మారాయి. మిడ్ మానేరులో ఇన్ ఫ్లో అధికంగా ఉండడంతో ముందు జాగ్రత్త చర్యగా అధికారులు 22 గేట్లను ఎత్తి బయటకు నీటిని వదులుతున్నారు. అదేవిధంగా కరీంనగర్ సమీపంలోని లోయర్ మానేరు డ్యాంలోకి వదర నీరు అధికంగా చేరుతూ గరిష్ట సామర్థ్యానికి దగ్గరగా రావడంతో పదహారు గేట్లను ఎత్తిన అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక వాగులు, చెరువులు పొంగి పొర్లుతూ ప్రధాన రహదారుల వెంట ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో పలు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసి అధికారులు బస్సులను నిలిపివేశారు. భారీ వర్షాల కారణంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఆయా ప్రాంతాల్లోని రోడ్ల వెంబడి నీరు ప్రవహించడమే కాకుండా, పలువురి ఇండ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని ఆర్టీసి వర్క్‌షాపు సమీపంలోని జగిత్యాల ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి నుంచే వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ ప్రాంతం గుండా వెళ్లే ఆర్టీసి బస్సులను దారి మళ్లించి పంపించారు. గురువారం మధ్యాహ్నం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో రోడ్డు డివైడర్లను తొలగించి, నీటిని దారి మళ్లించారు.

**రాజన్న సిరిసిల్లలో...** నిరాటంకంగా కురుస్తోన్న వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా అతలాకుతలం అవుతోంది. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలోని కామారెడ్డి- కరీంనగర్ ప్రధాన రహదారి మొత్తం జలమయమైంది. పట్టణంలోని శాంతినగర్, అశోక్ నగర్, అనంత్ నగర్, పాత బస్ స్టాండ్ ఏరియాతో పాటు పలు ప్రాంతాలు వరద నీటితో నిండి పోయాయి. ఆయా ప్రాంతాల్లోని రహదారులపై నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మార్కెట్ ఏరియా పెద్ద బజార్, ఆటో నగర్ ప్రాంతాల్లో వరద తాకిడికి వ్యాపార వాణిజ్య కేంద్రాలు మూసివేశారు.

**జమ్మికుంటలో...** నిరాటంకంగా కురుస్తోన్న వర్షాలు జమ్మికుంట మండలాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. జమ్మికుంట పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద నీటితో మునిగిపోయింది. భారీ వర్షాల కారణంగా బుధవారం రాత్రి నుంచే కాలనీలోని ఇండ్లల్లోకి వరద నీరు చేరింది. కాలనీలో నాలుగు వందలకు0 పైగా ఇళ్లు నీట మునిగాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. దీంతో పాటుగా అంబేద్కర్ కాలనీ, మోత్కులగూడెంలోని కొంత భాగం, నీట మునిగాయి. కాగా జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి.

**చిగురుమామిడిలో...** ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలు చిగురుమామిడి మండలాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మండలంలోని అనేక ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. మండలంలోని ఇందుర్తి, ఒగులాపూర్ గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రెండు గ్రామాల చుట్టూ నీరు చేరడంతో ప్రజలు ఆయా గ్రామాలను దాటి బయటకు వెళ్లలేని దుస్థితి దాపురించింది. వరుసగా కురుస్తున్న వర్షాలకు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడి దూకడంతో చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. వరద నీరు భారీ చేరడంతో ఇందుర్తి, కరీంనగర్, కోహెడ తదితర ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు ఎక్కడికక్కడ నిలిపివేశారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో వరద నీరు భారీ చేరడంతో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు పలు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ఈ సందర్భంగా గ్రామానికి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది.

**శంకరపట్నంలో...** మండలంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో అనేక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని చెరువులు, కుంటలు నిండి వరద నీరు రోడ్డు వెంట ప్రవహించడంతో తాడికల్, కాచాపూర్, అర్కండ్ల, ముత్తారం, వంకాయ గూడెం, మెట్టుపల్లితో పాటు పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గ్రామాల్లోని రోడ్లు, ఇండ్లు, స్మశాన వాటికలు జల దిగ్బంధంలో చిక్కుకుపోయాయి.

**సైదాపూర్‌లో...** వరదనీరు పోటెత్తడంతో మండలంలోని సోమారం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. గ్రామానికి ఆనుకొని ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రమాదకర స్థాయిలో వాగు కల్వర్టు పై నుండి భారీగా ప్రవాహం కొనసాగుతుండడంతో గ్రామానికి రాకపోకలు తెగిపోయాయి. ఎగువన ఉన్న గొలుసు కట్టు చెరువులు నిండి మత్తడి పడడంతో ఒక్కసారిగా



వరద పోటెత్తడంతో గ్రామస్తులు భయం భయంగా కాలం గడుపుతున్నారు.

**ఇల్లందకుంటలో..** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. జనావాస ప్రాంతాల్లోకి వరద నీరు చేరి అనేక మంది తీవ్ర అవస్థల పాలయ్యారు. పలు గ్రామాల్లోని ఇండ్లలోనికి నీరు రావడంతో ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇల్లందకుంట వార్డుల ప్రజలు లోతట్టు ప్రాంతంలో ఉన్న ఒకటి, రెండు, మూడవ వార్డుల్లోని ఇండ్లలోనికి నీరు చేరింది. పాతర్లపల్లి గ్రామంలోని పలు ఇండ్లల్లోకి వరద నీరు చేరడంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాతర్లపల్లి గ్రామం చుట్టూ ఉన్న వాగు వంకలు పొంగి పొర్లడంతో గ్రామం చుట్టూ నీరు చేరి, ఇతర గ్రామాలతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా ఉన్న రహదారులపై వరద నీరు ప్రవహించడంతో జలదిగ్బంధంలో చిక్కుకుంది.

**తిమ్మాపూర్‌లో...** భారీ వర్షాల కారణంగా తిమ్మాపూర్ మండలంలోని పలు చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. మన్నెంపల్లి గ్రామంలో వరద కాలువకు గండ్లు పడి వరద నీరు ఇండ్లల్లోకి చేరింది. అకస్మాత్తుగా నీరు చేరడంతో గ్రామంలోని పలు కుటుంబాలు, ప్రజలు పూర్తిగా నిరాశ్రయులుగా మారారు.

**కొత్తపల్లిలో..** భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా కొత్తపల్లి చెరువు నిండుకుండలా మారింది. భారీగా వరద నీరు చేరడంతో అలుగుపారింది. వర్షాల కారణంగా పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని రహదారులపై నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

**కోరుట్లలో...** గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కోరుట్ల పట్టణం కాలనీలన్ని నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారి మీద మోకాళ్ళ లోతు వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు రాకపోకలను నియంత్రించి నీటి ప్రవాహం తగ్గాక అనుమతించారు. పట్టణంలోని ప్రకాశం రోడ్డు, ఝాన్సీ రోడ్, గంగంపేట్, ఆదర్శనగర్, ముత్యాల వాడ, కల్లూరు రోడ్డు కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి.













# రానున్న 24గంటలు అప్రమత్తంగా ఉండాలి




- కెనాల్, కాలువల్లో నీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలి
- గ్రామస్థాయి అధికారులు గ్రామాల్లోనే రాత్రి బస చేయాలి

: కరీంనగర్ కలెక్టర్ బి. గోపి

కరీంనగర్ బ్యూరో, జులై 27 (మనం న్యూస్) : జిల్లాలో నిరంతరాయంగా కురుస్తోన్న వర్షాలు మరో 24 గంటలలో భారీ నుండి అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉన్నందున జిల్లా నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి.గోపి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం నుండి ఆర్డిఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, రోడ్ల నుండి వరదలు ప్రవేశించే చోట్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు వారికి భోజన ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. చెరువులు, కెనాల్ నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఇప్పటి వరకు హుజురాబాద్ నియోజక వర్గంలో ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, శంకరపట్నం, రామడుగు, చొప్పదండి మండలాల్లో అత్యధికంగా వర్షపాతం నమోదైందని, అక్కడి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమ మండల పర్యటించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు, మండలస్థాయి అధికారులతో సమన్వయమై క్షేత్రస్థాయిలో పర్యటిస్తు ఎప్పటికప్పుడు సమస్యలపై జాగ్రత్తచర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామస్థాయి అధికారులు గ్రామాల్లోనే నైట్ హాల్ట్ చేయాలి. రానున్న 24 గంటల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా నిర్వహించాలని, పంచాయతీరాజ్ శాఖ సానిటేషన్ కార్యక్రమాలను చేపట్టడానికి సిద్దంగా ఉండాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల్లో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చెరువుల గండ్లు పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డిపిఓ వీరా బుచ్చయ్య, డిఆర్డిఏ శ్రీలత, డీఎస్ఓ సురేష్, డిఎంహెచ్ఓ లలితా దేవి, డి ఐ ఓ అస్మత్ అలీ, బీసీ డబ్ల్యూ ఓ రాజ మనోహర్, డిఎండబ్ల్యూ మధుసూదన్, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ జయశంకర్, మున్సిపల్ ఎస్ఈ నాగమల్లేశ్వర్, ఏవో భగత్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వాగులను పరిశీలించిన ఎస్పీ సురేష్‌కుమార్



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 27 (మనం న్యూస్): ఆసిఫాబాద్ లోని గుండి వాగు, పెద్ద వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జిల్లా ఎస్పీ కె.సురేష్ కుమార్, ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్‌లు గురువారం పరిశీలించారు. కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో డిఎస్పీ కరుణాకర్‌తో కలిసి చింతల మానేపల్లి మండలం బాబాసాగర్ వాగు, దిందా వాగు, గూడెం లోని ప్రాణహిత నది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో భద్రతా దృష్ట్యా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో వాగులు దాటవద్దని ప్రజలకు సూచించారు. వ్యవసాయదారులు, మత్స్యకారులు జాగ్రత్తలు పాటించాలని, వరద భారీగా ఉన్న ప్రాంతాల్లో వాగులు దాటే సాహసం చేయవద్దని తెలిపారు. ఎలాంటి ఆపదలు వచ్చినా పోలీసు శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

## బాత్రూం గోడ కూలి మహిళ మృతి



కోరుట్ల, జులై 27 (మనం న్యూస్): నిరాటంకంగా కురుస్తోన్న వర్షాల కారణంగా బాత్రూం గోడ కూలి మహిళ మృతి చెందిన ఘటన కోరుట్ల పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని జవహర్ రోడ్‌కు చెందిన బోస్కరి విజేత (29) స్నానం బాత్రూంలో వెళ్లి స్నానం చేస్తుండగా వర్షపు నీటితో పూర్తిగా తడిసిన గోడ ప్రమాదవశాత్తు కూలడంతో మృత్యువాతపడింది. గోడ కూలిన శబ్దాన్ని విన్న భర్త కాశీరాం, కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలో పడి ఉన్న విజేతను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని ధృవీకరించారు. మృతురాలి భర్త కాశీరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

## మానేరు ఉగ్రరూపంతో పల్లె జనం పరిషాన్

- ఇండ్లలోకి చేరుకున్న వరద నీరు
- బిక్కు బిక్కుమంటున్న గ్రామస్థులు
- పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు



మంథని,జూలై 27 మనం న్యూస్ : వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మంథని మండలం తడిసి ముద్దయిపోయింది. జనజీవనం అతలాకుతలమైపోంది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మంథని మండలంలోని చిన్నఓదాల,గోపాల్‌పూర్,నాగేపల్లి,సోమన్‌పల్లి గ్రామాలలోని మానేరు వరద నీరు ఉగ్రరూపం దాల్చదంతో పల్లె జనం పరిషాన్ అవుతున్నారు.వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయైపోయాయి. రహదారులపై నుండి నీరు ప్రవహించడంతో పలుచోట్ల రహదారులు నిలిచిపోయాయి. భారీ వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు బిక్కు బిక్కు మంటూ ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల సమీపంలోని చుట్టుపక్కల ఉన్న వరి పంట పొలాలు,నీట మునిగాయి.వరదా నీరు చెరువులల్లలోకి అధికంగా రావడంతో చెరువులు నిండుకుండలా మారాయి. అలాగే భారీ వర్షాలతో వరద ముంపు గురైన మండలంలోని నాగేపల్లి గ్రామాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సెగ్గం రాజేష్,సింగిల్ విండో డైరెక్టర్ రవికంటి సతీష్,బూడిది శంకర్,కుడుదుల వెంకన్న, ఆరిఫ్, గ్రామప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వరద నీటిని పరిశీలించిన ఎంపిపి



కొత్తపల్లి, జులై 27 (మనం న్యూస్) : కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామం వద్ద వేములవాడ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో అక్కడి పరిస్థితిని ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ గురువారం పరిశీలించారు. రహదారిపై ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు. రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకొని ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు.

## వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్



తిమ్మాపూర్, జులై 27 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో చెరువులు, కుంటలు నిండి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, వాగుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి మోహన్ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఏ ఆపద వచ్చినా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి వారికి సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## అమ్మ పరివార్ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు




గోదావరిఖని,జులై 27 (మనం న్యూస్): గోదావరిఖనిలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు కోదాటి వినోద్ కుమార్ కుమార్తె జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు.ఆశ్రమంలోని పిల్లల మధ్య కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం నిరుపేద వృద్ధులకు, వికలాం గులకు, యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాతంగి శివరాజ్,దరిపెల్లి శ్రీకాంత్, మిట్టపల్లి అశోక్, పసునూటి నరేందర్, పసునూటి సురేందర్, కొండ్ర మధు శ్యామ్, ఆరేపల్లి శ్రీదేవి, పుల్లూరి అనిల్, అమ్మ పరివార్ ఆశ్రమ నిర్వాహకులు సిబ్బంది నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు

# యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్, ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, జులై 27 (మనం న్యూస్): రెండు రోజులు భారీ వర్షాలు కురియనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సర్వ సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఒక్క ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారీ వర్ష సూచన దృష్ట్యా అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై గురువారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ లు , ఆర్డీవోలు , అన్నీ ప్రభుత్వ జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దార్ లు, ఎంపిడివో లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ లతో ఎస్పి అఖిల్ మహాజన్ తో కలిసి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాగ్ జయంతి మాట్లాడుతూ రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో సీరియస్ గా దృష్టి పెట్టి సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, ఆవాసలకు భారీ వర్షాల వల్ల రాకపోకలు నిలిచిపోయిన చోట డయాలసిస్, క్యాన్సర్ రోగులకు వైద్య సహాయం అందేలా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలనీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు ను అదేశించారు. 8 నెలలు నిండిన గర్భిణులను సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. గ్రామాలకు త్రాగునీటి సరఫరా కు అంతరాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్వాలిటీ రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా మిషన్ భగీరథ అధికారులు మానిటర్ చేయాలని చెప్పారు. శిథిలావస్థలో, ప్రమాదకరం ఉన్న ఇండ్లలో ఉన్న వారినీ వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను కూడా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించాలని అన్నారు. సిరిసిల్ల లోని మానేరు , వేములవాడ పట్టణంలో నీ



మూల వాగు బండ్ వద్ద 24 గంటలు పాటు పర్యవేక్షణ ఉండేలా మున్సిపల్ అధికారులు డ్యూటీలు వేయాలన్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గస్తీలను పెంచాలన్నారు. బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోనీ చెరువు ఓవర్ ఫ్లో అయ్యేందుకు అవకాశం ఉన్న దృష్ట్యా అక్కడ ఇరిగేషన్ ఏఈని రాత్రిపూట కూడా ఉంటూ పర్యవేక్షణ చేసేలా చూడాలని జిల్లా ఇరిగేషన్ అధికారినీ కలెక్టర్ ఆదేశించారు. ఇసుక సంచులు కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. రాకపోకలు లేని ఫాజుల్ నగర్, వట్టెంల, శాత్రాజుపల్లి, హన్మజి పేట గ్రామాల ప్రజలకు అత్యవసరం వైద్య సహాయం అందేలా జిల్లా వైద్యాధికారి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీటి ప్రవాహాలు , కాజ్ వే లు ఉన్న అన్ని గ్రామాలలో నైట్ డ్యూటీ లు వెంటనే వేయాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ చెరువులు, జలాశయాల్లోకి మత్యకారులు వేటకు వెళ్లకుండా, అలాగే గొర్రె కాపరులు నీటి ప్రవాహాల చెంతకు వెళ్లకుండా ఆ కమ్యూనిటీ ప్రజలను కలిసి చెప్పాలన్నారు. జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.

## భారీ వర్షాలతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు

### మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జులై 27 (మనం న్యూస్)ః భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్టచర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఈఎన్సి, సిపి లతో కలసి కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం 16 గేట్లను ఆయన తెరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెనాల్ ల ఓవర్ ఫ్లో కారణంగా రోడ్లపై నుండి వరద ప్రవహించడంతో అక్కడక్కడ కొంతమేర రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. భారీ వర్షాలతో జిల్లా కేంద్రంలో నీరు నిలిచిన అరగంటలోనే నీరు మొత్తం ఖాళీ అయిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన వెనువెంటనే చర్యలు తీసుకోవడానికి అధికార యంత్రంగం సిద్దంగా ఉందని, ఇప్పటి వరకు ఎటువంటి చిన్న సంఘటన కూడ సంభవించలేదని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నందున అత్యవసర పనులుంటే తప్ప బయటకు రావద్దని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి. గోపి, సిపి సుబ్బారాయుడు, మేయర్ సునీల్ రావు , ఈఎన్సి శంకర్, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,ఇరిగేషన్ ఎస్ఈ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓసి అందించిన ఎమ్మెల్యే ఆత్రం సక్కు



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 27 (మనం న్యూస్)ః జిల్లాలోని రెబ్బెన మండలం ఆదర్శ కాలనీకి చెందిన ఎ.మూర్తి అనారోగ్యం బారిన పడగా, ఆయన అత్యవసర చికిత్స కోసం ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే ఎల్ఓసిని గురువారం అందించారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్వోసి పత్రాలను అందజేశారు.

## వరద బాధితులకు ఆహారాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు



ఇల్లందకుంట, జులై 27 (మనం న్యూస్)ః ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇండ్లల్లో నీరు చేరి నిత్యావసర వస్తువులను సైతం కోల్పోయిన మండల కేంద్రంలోని బాధితులకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనుమల్ల సంపత్, గుండారపు సాయిలు బాసటగా నిలిచారు. వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో సర్వం తడిచిపోయి తినడానికి ఇబ్బందులు పడుతోన్న ప్రజల అవస్థలను చూసిన వారు వారి కడుపు నింపుకునేందుకు ఆహార పొట్లాలను అందించారు. పట్టణంలో నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించిన సంపత్, సాయిలు వరద బాధితుల ఇళ్లల్లోకి వెళ్లి ఆహారాన్ని అందించడం పట్ల స్థానికులు వారిని అభినందించారు.

## వరణుడి ఉగ్రరూపం

## పొంగిపొర్లిన చెరువులు

### క్షేత్ర స్థాయిలో అధికారుల సహాయ చర్యలు



వెల్గటూర్,జూలై 27(మనం న్యూస్): గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా చెరువులు వాగులు ఉప్పొంగుతున్నాయి. ఉమ్మడి మండలాలలోని రాజరాంపల్లి గోదావరిఖని మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న రాజరాంపల్లి వద్ద తాత్కాలిక వంతెన కొట్టుకొని పోగా రాకపోకలు నిలిచిపోయాయి.పాత గూడూరు కొత్తపేట ,పడకల్ జగదేవ్ పేట, గొడిసెల పేట మారేడుపల్లి, చేగ్యామ్, పైడిపల్లి, ఎండ పల్లి గ్రామాలలో చెరువులు కుంటలు నిండడం తో వంతెన ల పై నుండి నీరు ప్రవహించింది.జగదేవ్ పేట వెల్గటూర్ మార్గంలో లారీ వరద లో చిక్కుకుపోయింది. ఉండేడ గ్రామంలో చెరువు పూర్తి గా నిండడం తో సర్పంచ్ అధ్వర్యంలో మత్తడి ని జేసీబీ సహాయం తో తొలగించారు. కోటిలింగాల, చేగ్యాం పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎండ పల్లి తాహసిల్దార్ మెండి ఉదయ్ కుమార్, గిర్దావర్ వంగల కరుణాకర్ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

## భారీ వర్షాల్లోనూ పోలీసుల సేవలు

### వరద ప్రాంతాల ప్రజలను రక్షించిన ఖాకీలు



రాజన్న సిరిసిల్ల, జులై 27, (మనం న్యూస్): భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, ప్రజా రక్షణే ప్రథమ లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సహాయక చర్యలను నిర్వహించింది. జిల్లా వ్యాప్తంగా నీటిలో చిక్కుకున్న సుమారు 80 కుటుంబాలను, సిరిసిల్ల పట్టణంలో సుమారు 60 మందిని, వివిధ మండలాల్లో సుమారు 140 మందిని, గర్భిణిలను, వృద్ధులను వివిధ శాఖల సమన్వయంతో పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జిల్లాలోని పోలీస్ యంత్రాంగం గురువారం ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రమాదకరంగా ఉన్న చెరువులు, వాగులు, రహదారుల వద్ద సిబ్బందితో పాటు బారికేడింగ్ ఏర్పాటు చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయితీ శాఖలతో సమన్వయం చేసుకుంటూ రక్షణ చర్యలు కొనసాగిస్తున్నారు.

# వరద సహాయక చర్యల్లో కమిషనరేట్ పోలీసులు

కరీంనగర్ క్రైం, జులై 27 (మనం న్యూస్): కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు వరద సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. బుధ, గురువారాలు రెండు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రోడ్లపై నిలిచిన నీటిని పలుగు, పారలు, ఇతర రకాల సామాగ్రిని ఉపయోగిస్తూ కాలువల్లోకి తరలించారు. వరదల ప్రభావంతో రవాణా స్తంభించి పోయిన ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా రోడ్లపై స్టాపర్లు, కంచెలు లను పెట్టి జాగ్రత్తలు తీసుకున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయక చర్యలు ద్వారా రక్షించిన పోలీసులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. వరదల ఉధృతి కొనసాగుతున్నందున లోతట్టు ప్రాంతాలకు చెందిన ప్రజలు అప్రమత్తులను చేశారు. ప్రమాద హెచ్చరికలు తెలియజేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలపై గ్రామాల్లో దండోరా వేయించారు. శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండకూడ దని సూచించారు. దిగ్బంధంలో చిక్కుకున్న ప్రజలను రోప్ లు, కొన్ని ప్రాంతాలు తెప్పలు, పడవల ద్వారా బయటకు తీసుకువచ్చి పోలీసు వాహనాల్లో పునరావాస కేంద్రాలకు తరలించారు. నీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో ప్రొక్లైన్ ల సహాయంతో నీటిని మళ్లించారు. ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లిలో జలదిగ్బంధంలో చిక్కుకున్న 25 కుటుంబాలకు చెందిన 150 మందిని ఎస్ఐ రాజ్ కుమార్ పోలీసు సిబ్బంది, స్థానికుల సహకారంతో రక్షించి తరలించారు. వారికి అన్నదానం చేశారు. గన్నేరువరం నుండి పారువెల్లి మధ్యలో రోడ్డుపై వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. పోలీసులు రాకపోకలను నిలుపుదల చేశారు. రామడుగు మండలం దేశ్ రాజ్ పల్లిలో చెరువుకు గండిపడే ప్రమాదం ఉందని గుర్తించి టిప్పర్ల ద్వారా మట్టిని తెప్పించి ఇసుక బస్తాలను అడ్డుగా పెట్టి గండి పడకుండా జాగ్రత్త తీసుకున్నారు. ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలంపల్లి - మొగిలిపాలెం రోడ్డుపై పడిపోయిన చెట్లను ఎస్ఐ ఆధ్వర్యంలో తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని గునుకులపల్లి - ఇందుర్తి కల్వర్టు మీదుగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కంచెను వేసి రాకపోకలు నిలుపుదల చేసి దారి మళ్లింపు చర్యలు చేశారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని



కల్వల ప్రాజెక్టు కు గండిపేట అవకాశాన్ని ప్రమాదాన్ని గుర్తించి ఇసుక బస్తాలు వేయించి చర్యలు తీసుకున్నారు. మానకొండూరు - గట్టుదుద్దెనపల్లి రోడ్లపై చెట్లు విరిగిపడి రవాణా సౌకర్యాలు స్తంభించిపోవడంతో వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు వాటిని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. సైదాపూర్ మండలం సోమారం గ్రామం నుండి ఏక్లాస్ పూర్ గ్రామం మధ్య పెద్ద మైళ్ళ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పోలీసులు ఏలాంటి ఆస్తి నష్టం జరగకుండా రాకపోకలను నిలుపుదల చేశారు. మండలంలోని అర్ఖండ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వీణవంక మండలం గంగారం, ఎలబాక, చల్లూరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎవరూ వాగు దాటకుండా పోలీసులు కంచెను వేసి రాకపోకలను నిలుపుదల చేశారు.

**: 692 మందిని రక్షించిన పోలీసులు:**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఉప్పొంగుతున్న వాగులు వంకల తో వరద ఉధృతి ప్రభావంతో జరజగ్బంధంలో చిక్కుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన692 మందిని పోలీసులు వివిధ ప్రభుత్వ అధికారుల సహాయంతో వారిని రక్షించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు తరలించారు. జమ్మికుంట లో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాల్లో 205 మందిని, ఇల్లంతకుంట లో ఏర్పాటు చేసిన కేంద్రానికి 30 మందిని తరలించారు.

**: వరద ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్:**

వరదల్లో చిక్కుకున్న ప్రాంతాల్లో గురువారం జిల్లా కలెక్టర్ బి గోపి, పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడులు పరిశీలించారు. హుజరాబాద్ మండలంలోని చెల్పూరు - బొంతలపల్లి రహదారి కొట్టుకుపోయిన ప్రాంతాన్ని తొలుత పరిశీలించారు. అనంతరం ముంపునకు గురైన జమ్మికుంటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతో పాటు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను సమీక్షించారు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంతో పాటు ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. కమీషనరేట్ కేంద్రంలో కంట్రోల్ నుండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని తెలిపారు.

వర్షాలు ఇంకా బాగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రేయింబవళ్లు సహాయ చర్యలు అందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, అత్యవసర పరిస్థితులు ఎదురైనట్లయితే ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670744 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ శాఖ అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారుల సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. సహాయక చర్యల్లో తమవంతు సహకారం అందించిన వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వరద సహాయక చర్యల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న అన్ని స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులను సిపి సుబ్బరాయుడు అభినందించారు.



## సుల్తానాబాద్ వరద ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సుల్తానాబాద్,జూలై 27 మనం న్యూస్ : జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా వరద ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలో వరద కారణంగా చెరువులు పొంగిపొర్లుతుండడంతో స్వప్నకాలనీలో ఇండ్ల ప్రాంగణంలో నీరు చేరింది. స్వప్నకాలనీ సందర్శించిన జిల్లా కలెక్టర్,మెడికల్ బృందాలను ఏర్పాటు చేసి స్వప్నకాలనీలోని ప్రతి ఇంటి వద్ద ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో జలమయమైన పూసాల రోడ్డును పరిశీలించిన కలెక్టర్ జేసిబి సహాయంతో నీటి ప్రవాహానికి అటంకాలు తొలగించి త్వరితగతిన క్లియర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ఆర్ టి ఓ కార్యాలయం దగ్గర గల రోడ్డు వద్ద జలమయమైనా రోడ్డును పరిశీలించిన కలెక్టర్,ముందు జాగ్రత్త చర్యలు వహించాలని అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు,అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ పర్యటనలో కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత,సుల్తానాబాద్ తహసీల్దార్ యాకన్న,తదితరులు పాల్గొన్నారు.



# ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

## సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ

కరీంనగర్, జులై 27 (మనం న్యూస్):సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల జనగళం, ఐక్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆగస్టు 12న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ పిలుపునిచ్చారు. గత 12 రోజులుగా పాత పెన్షన్ సాధన కోసం సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ సాధన కోసం ఈ నెల 16న గద్వాల జిల్లా జోగులాంబ అలంపూర్ లో మొదలైన పాత పెన్షన్ సాధన సంకల్ప రథం గురువారం ఉదయం కరీంనగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా రథానికి ఆహ్వానం పలుకుతూ జిల్లా అధ్యక్షుడు గొనె శివరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు వీరబత్తిని శీను, జీవన్ కుమార్, మ్యాన పవన్, నాయకులు సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్‌లను పూలమాల, శాలువా తో స్వాగతించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం సిపిఎస్ రద్దు నినాదంతో స్లోగామ్స్ తీస్తూ బైక్ ర్యాలీతో కలెక్టరెట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్ కు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా లక్షా 72 వేల కుటుంబాలు ఈ సిపిఎస్ విధానంతో ఎంతో మానసిక అస్థిరతకు లోనవుతున్నాయని, ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాల్లో రాజస్థాన్, చత్తీస్గఢ్, పంజాబ్ ,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ అమలు చేస్తున్నాయని తెలిపారు. కర్ణాటకలో రాబోయే బడ్జెట్ సమావేశాల్లో పాత పెన్షన్ అమలు విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో సిపిఎస్ లో రద్దు పరిచే తొలి రాష్ట్రంగా కావాలని ఇప్పటికే రాష్ట్ర



ప్రభుత్వ సొమ్ము ఎన్. పి.యస్ ట్రస్టులో 16 వేల కోట్ల రూపాయలు పెన్షన్ నిధిగా ఉందని సిపిఎస్ కు రద్దు పరిచి రాష్ట్ర ప్రభుత్వం ఈ పెన్షన్ నిధితో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు త్రిపాల్ సింగ్, కమలేష్, లక్ష్మరెడ్డి, రహీమ్, బాలకిషన్,కటకం రమేష్ మైపాల్ రెడ్డి గారు తిరుపతి రెడ్డి, రవీంద్ర చారి, విద్యాసాగర్, రంగారావు, గోన శ్రీనివాస్, పోరెడ్డి దామోదర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మీసాల మల్లిక్, శ్యాంసుందర్, మాడుగుల రాములు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కరీంనగర్ బాధ్యులు నరేందర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## టార్పలిన్ కవర్ అందజేసిన తాళ్లపల్లి మనోజ్‌గౌడ్

సుల్తానాబాద్,జూలై 27 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పూసాలలోని పద్నాలుగవ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన వర్మని సత్తెమ్మ శ్రీ శే లక్ష్మీనారాయణ బుక్కగుల్లాలు అమ్ముకుంటా జీవనోపాధి కొనసాగిస్తూ ఉపాధి కొనసాగించుకుంటుంది. గత ఎనిమిది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గున పెంకుల ఇల్లు ఉరుస్తుండడంతో గ్రామస్థుల సమాచారం మేరకు తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్‌కు తెలుపగా వెంటనే స్పందించి తమ వంతు సహాయంగా టార్పాలిన్ కవర్ అందజే శారు. ఈ సందర్భంగా మనోజ్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాల ప్రభావం కారణంగా ఎవరైనా పెంకుల ఇల్లు మమ్మల్ని సంప్రదించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,ఎండి రఫీక్,ఎండి వాహిద్,చొప్పరి



సుమన్,వడాల శేఖర్,చొప్పరి లక్ష్మీరాజం,వడాల వకుల తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**- పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు**

**- గృహాలలోకి చేరిన వర్షపు నీరు తెగిన రోడ్లు**

సుల్తానాబాద్,జూలై 27 మనం న్యూస్ ః వారం రోజులుగా భారీ వర్షాలకు పెద్దపల్లి జిల్లా ,సుల్తానాబాద్ మండలం తడిసి ముద్దయిపోయింది. జనజీవనం అతలాకుతలమైపోతుంది బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమైపోయాయి రహదారులపై నుండి నీరు ప్రవహించడంతో పలుచోట్ల రహదారులు తెగిపోయాయి భారీ వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవాలయాల్లోకి నీరు చేరి గర్భగుడి పూర్తిగా మునిగిపోయింది. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి రాజీవ్ రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో రహదారి కోతకు గురైపోయింది. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపాన రహదారి పూర్తిగా వర్షానికి చెడిపోవడంతో మున్సిపల్ సిబ్బంది పోలీసులు వన్వే ఏర్పాటు చేసి రాకపోకలను కొనసాగించారు. స్థానిక స్వప్నకాలనీ సమీపంలో సెల్లార్ కి నీరు చేరడంతో బిల్డింగ్ పూర్తిగా నీటిలో మునిగిపోయింది. రహదారులపై నుండి నీరు ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలోని





రెండో వార్డులో సాయిరాం ఫంక్షన్ హాల్ గార్డెన్ సమీపంలోని చుట్టుపక్కల గల చాలా ఎకరాల వరి పంట పొలాలు నీట మునిగాయి. జవహార్‌నగర్ సాయిబాబా దేవాలయం ముందు పూర్తిగా చెరువును కల్పించే విధంగా నీటితో నిండిపోయింది. పొలాలలో నీరు నిలిచి పూర్తిగా నీట





మునిగిపోయాయి స్థానిక పెద్ద చెరువులోకి వరద నీరు అధికంగా రావడంతో చెరువు నిండుకుండలా మారింది. రహదారి పూర్తిగా జలదిగ్భంధంలో మునిగిపోయింది. పూసల రోడ్డు సమీపంలో ఇళ్లలోకి నీరు చేరి రోడ్డుపై నీరు నిలవడంతో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వప్నకాలనీ సమీపాన గృహంలోకి నీరు చేరి ఇంటి యజమానులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ తన సిబ్బందితో ఎప్పటికప్పుడు జెసిబిలు మున్సిపల్ సిబ్బందితో కచ్చా ట్రైన్ లను ఏర్పాటు చేసి నీరు మళ్ళించారు. వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత కృష్ణ స్థానిక జవహర్‌నగర్ సమీపాన నీరు నిలవడంతో కాలనీవాసులను అప్రమత్తం చేశారు. కౌన్సిలర్లు తమ పరిధిలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు చేపట్టారు. మండలంలోని చిన్నకల్వల గ్రామంలో గృహాలలో నీరు చేరడంతో సర్పంచ్ రమేష్‌గౌడ్ కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కదంబపూర్ గ్రామంలో భారీ వర్షానికి ఇల్లు కూలిపోయింది. నీరుకుల్ల రోడ్డులో వర్షం నీరు చేరడంతో తొర్రికొండ రమేష్‌కు చెందిన పరాడి గోడ కూలిపోయింది.మండలంలోని దేవునిపల్లి గ్రామంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు గ్రామంలో నీరు నిలవడంతో జెసిబి సహాయంతో కచ్చా డ్రైలను ఏర్పాటు చేసి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టారు.



## వరద తీవ్రత కారణంగా పేషంటులను పెద్దపల్లికి తరలింపు

మంథని,జూలై 27 మనం న్యూస్ ః భారీ వర్గాల వరద తీవ్రత కారణంగా పై అధికారుల సూచన మేరకు మంథని మాతాశిశు కేంద్రంలో ఉన్నటువంటి డెలివరీ అయిన పేషంటులను పెద్దపల్లి మాతా శిశు కేంద్ర నకు తరలించారు. అత్యవసరమైన ప్రసూతి,గర్భిణి స్త్రీ సేవల కొరకు సివిల్ ఆసుపత్రి సిహెచ్‌సి మంథని లక్ష్మీనారాయణ స్వామి గుడి దగ్గర ఆసుపత్రిలో వైద్యసేవలు యాథావిధిగా అందించబడుతాయి. సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



# వరద బాధితులకు అండగా పుట్ట దంపతులు

**- అధర్యపడకండి అండగా ఉంటాం**

**- మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ**

**- వాగులో చిక్కుకున్న వారికి ధైర్యం**

**- తొందరపడి వాగు దాటే ప్రయత్నాలు చేయద్దు**

**- అవసరమైతే హెలికాప్టర్లను తెప్పిస్థాం**

**- అధికారులు చేపట్టే చర్యలకు సహకరించాలి**

**- పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**

మంథని,జూలై 27 మనం న్యూస్ ః కుండపోత వర్షాలతో వరదల్లో చిక్కుకున్న బాధితులకు పుట్ట మధుకర్ శైలజ దంపతులు అండగా నిలుస్తున్నారు. మంథని మాతా శిశు ఆసుపత్రిలో వరద నీరు చేరు ప్రమాదం ఉన్నందున అక్కడున్న పేషంట్లను స్వయంగా మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. చిన్నపిల్లల తల్లులు క్షేమంగా వెళ్లి రండి అంటూ మున్సిపల్ చైర్మన్ కోరారు. గోపాల్‌పూర్ మానేరు వాగులో చిక్కుకున్న సుమారు 12 మంది బాధితులను రక్షించడానికి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్



పుట్ట మధుకర్ అధికారులను ఆదేశించారు. స్వయంగా రక్షణ చర్యలు పర్యవేక్షిస్తూ మానేరు వాగులో చిక్కుకున్న వారిని కాపాడడానికి జిల్లా అధికారులను,సిబ్బందిని రంగంలోకి దింపారు.

పరిస్థితిపై ఎప్పటికప్పుడు సీఎంవోకు సమాచారం ఇవ్వడంతో పాటు వారి రక్షణకు అవసరమైన బోట్లను,గజ ఈతగాళ్లను రప్పించడానికి త్వరితగతిన ఏర్పాట్లు చేస్తున్నారు. వాగులో చిక్కుకున్న వారికి ధైర్యం కల్పిస్తూ అవసరమైతే హెలికాప్టర్లను తెప్పిస్తామని ఎవరూ తొందరపడి వాగు దాటే ప్రయత్నాలు చేయకుండా అధికారులు చేపట్టే చర్యలకు సహకరించాలని కోరారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వరద బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# వరద ఉధృతిలో చిక్కుకున్న సిబ్బందిని వెంటనే కాపాడాలి

## మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు



మంథని,జూలై 27 మనం న్యూస్ : మంథని మండలంలోని గోపాల్‌పూర్ ఇసుక క్వారీ వద్ద వరద ఉధృతిలో చిక్కుకున్న సిబ్బందిని వెంటనే కాపాడాలని జిల్లా కలెక్టర్,ఎమ్మార్వోను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు కోరారు. ప్రస్తుతం వాళ్లను కాపాడే విధంగా సహాయ చర్యలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. గోదావరి ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ శ్రీధర్‌బాబు అన్నారు. గోదావరి, మానేరు ప్రాంత ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలను తరలించాలని ఆయన ఎమ్మార్వోలను కోరారు. తాడిచర్ల, మల్లారం చిన్న ఓదాల,గోపాల్‌పూర్ తదితర గ్రామాలు మానేరు పరివాహ ప్రాంతాల ప్రజలు గోదావరి ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరారు. అలాగే మంథని మాతాశిశు ఆసుపత్రిలోకి వరద వచ్చే అవకాశం ఉన్నందున పేషెంట్లను పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి తరలించాలని ఆయన ఉన్నత అధికారులకు తెలిపారు.

## మానేరు ముంపు గ్రామాలను పరిశీలించిన ఎంపీపీ జక్కుల ముత్తయ్య



ముత్తారం,జూలై 27 మనం న్యూస్ : మండలంలోని ముత్తారం, ఓడేడు,పారుపల్లి,ఖమ్మంపల్లి గ్రామంలో మానేరు ఉప్పొంగి ఇండ్లలోకి నీరు చే రడంతో గ్రామంలో గురువారం ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య,ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపిఓ వేణుమాదవ్‌లతో కలిసి మానేరును పరిశీలించిన అనంతరం బాధితులతో ఎంపీపీ ముత్తయ్య మాట్లాడుతూ మానేరు ఒడ్డును అనుకొని ఉన్న ఇండ్లలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పూర్తిగా ఇండ్లలోకి నీళ్లు చేరి నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ప్రభుత్వ స్కూళ్లలోకి చేర్పించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ దేవునూరి భానుకుమార్,మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కుల అందజేత



రామగిరి,జూలై 27 మనం న్యూస్ : మంగళవారం రోజున ఏఎల్‌పి గనిలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బూర్ల సారయ్య సతీమణి జ్యోతి కి గురువారం 15 లక్షల రూపాయల స్పెషల్ ఎక్స్‌గ్రేషియా 90 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఎస్ఓటు జి ఎం ఏపిఏ డి.బైద్య,టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్యలు అందజేశారు. వారు మాట్లాడుతూ కంపెనీ పరంగా వచ్చే మిగతా బెనిఫిట్స్,డిపెండెంట్ ఉద్యోగం ప్రక్రియను కూడా త్వరగతిన పూర్తి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం ఎం.రవీందర్‌రెడ్డి,సీనియర్ సెక్యూరిటి అధికారి ఈ.లక్ష్మీనారాయణ,జిఎం కమిటీ సభ్యుడు దేవా శ్రీనివాస్,పిట్ సెక్రటరీ దాసరి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# సబ్బితం జలపాతం సందర్శనకు ఎవరు రావద్దు

### ప్రజల రక్షణ,ప్రాణాల దృష్ట్యా జలపాతం సందర్శన నిలిపివేత

### తాత్కాలిక ఆనందం కోసం ప్రాణాలను కోల్పోవద్దు

### పోలీస్ చెక్ పోస్ట్, పికెట్ ఏర్పాటు : బసంత్‌నగర్ ఎస్సై వెంకటేష్

పెద్దపల్లి, జూలై 27 (మనం ప్రతినిధి): పెద్దపల్లి మండలంలోని సబ్బితం గౌరీ గుండాల జలపాతం సందర్శనకు ఎవరు రావోద్దని బసంత్‌నగర్ ఎస్సై ఐ.వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కాలిక ఆనందాల కోసం యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశామని, నిషేదాజ్ఞలు ఉన్నాయని, పోలీస్ వారి మాటలను పట్టించుకోకుండా యువత కొందరు మధ్యామాల్లో పోస్టుల కోసం సెల్ఫీ మోజులో పడి, స్నేహితులతో సరదా కోసం యువత ప్రాణాలు పోగుట్టుకుంటున్నారని అన్నారు. సబ్బితం జలపాతం వద్ద యువకులు చనిపోవడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని సందర్శనను నిలిపివేస్తున్నామని తెలిపారు. భారీవర్షాల కారణంగా జలపాతం వద్ద ఉధృతంగా నీరు ప్రవహిస్తుందని ఆయన పేర్కొన్నారు. జలపాతం సందర్శనకు ఎవరు రావద్దని బసంత్ నగర్ ఎస్సై వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

## అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేసిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



వీణవంక- జూలై27 (మనం న్యూస్) : మండలంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హు జురాబాద్ నియోజకవర్గం లోని వివిధ శాఖల అధికా రులు , ప్రజా ప్రతినిధులతో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి టెలికాన్ఫరెన్స్ ద్వారా గురు వారం సంబాషించారు. ప్రజలు ఎవరు చెరువులు,వాగుల వద్దకు వెళ్లవద్దని ,విద్యు త్ స్తంభాలు తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని ,శిథిలావస్థల ఉన్న గృహాలలో ఉంటు న్నవారు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల వెంట ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని సూచించారు.

## వరద ప్రభావంలో రెండు ఎడ్లు కొట్టుకుపోయిన మామిడి కొమురయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



కాల్వశ్రీరాంపూర్,జూలై 27 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల నక్కలవాగులో నిన్న మామిడి కొమురయ్య రెండు ఎడ్లు చనిపోయిన సంఘటన శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్ పంపించి(10,000) రైతు ఆర్థిక సహాయం అందిమమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బిట్ల సుధాకర్,జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి,సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్య,వైస్ ఎంపీపీ శిరీష అనిల్,కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బుసి సదాశివరెడ్డి,కో ఆప్షన్ ఇబ్రహీం, నాయకులు ఎరబాటి రవి కుమారస్వామి,కడారి నవీన్,మూడెతుల సదయ్య,సంపత్,లింగయ్య,పంది రవి,రైతులు తదితరులు ఉన్నారు.

## యాచకులకు రెయిన్‌కోట్ కవర్స్ పంపిణీ

### సేవాపుడ్ ఆర్గనైజేషన్ సభ్యులు



పెద్దపల్లి, జూలై 27(మనం ప్రతినిధి): కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సేవా స్పూర్తితో సేవా పుడ్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం యాజకులకు రెయిన్ కోట్ కవర్స్ పంపిణీ చేశారు. పట్టణంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్, బస్టాండ్ కూడలిలో ఉండే యాచకులు తడవకుండా ఉండేందుకు 30మంది యాచకులకు పంపిణీ చేసినట్లు సేవా పుడ్ ఆర్గనైజేషన్ చైర్మన్ బొంకూరి అఖిల్ తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాశిపాక వాసు, వెన్నం రవీందర్, పల్లె మధు, సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దు

### పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి

పెద్దపల్లి, జూలై 27(మనం ప్రతినిధి): ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లిమున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి అన్నారు. గురువారం రంగంపల్లి వద్ద రాజీవ్ రహదారి, పలు వార్డులలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్నచోట తీసుకోవాల్సిన చర్యలు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు





సూచించారు. బస్టాండ్ వద్ద నీరు నిలవడంతో జేసీబి సమాయంతో చెట్టును తొలగించి బస్సుల రాకపోకలను పునరుద్దరించడం జరిగిందనితెలిపారు. ఎటువంటి పరిస్థితులైన ఎదుర్కోవడానికి మున్సిపల్ కౌన్సిల్, సిబ్బంది సిద్దంగా ఉన్నామని పట్టణ ప్రజలు అత్యవసర పరిస్థితులలో మాహెల్ప్ లైన్‌నెంబర్ 9988556162 సంప్రదించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు కొమిరిశెట్టి కనకలక్ష్మి, శ్రీకాంత్, బొంకూరి భాగ్యలక్ష్మి సన్ని, గాదె మాధవి, పూదరి చంద్రశేఖర్, పాగాల సోని శ్రీకాంత్, సాహిదా సాబీర్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు వెన్నంపల్లి రవీందర్, కాశిపాక వాసు, బొంకూరి అఖిల్, బొంకూరి నిఖిల్, పల్లె మధు, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్‌రెడ్డి, పులిపాక రాజు, జయరాజ్, చిన్న శ్రవణ్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరపి కురుస్తున్న వర్షాలు

### పొంగిపొర్లుతున్నా వాగులు వంకలు

### నీట మునిగినా పంట పోలాలు

### రాకపోకలకు అంతరాయం

పెద్దపల్లి, జూలై 27(మనం ప్రతినిధి): జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. పెద్దపల్లి జిల్లా సమీపంలోని రంగపల్లి వద్ద రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి వాగు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే రంగపల్లి వద్ద రహదారిపై వరద నీరు రావడంతో కరీంనగర్ నుండి వస్తున్న వాహనాలను దారి మళ్లీంచారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. భారీ వర్షాలకు మండలంలోని పంట పోలాలు నీటమునిగాయి.












## ఇసుక క్వారీలో చిక్కుకున్న వారికి రక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



మంథని,27(మనం న్యూస్): పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం గోపాల్‌పూర్ గ్రామంలోని ఇసుక క్వారీలో పనిచేస్తున్న 15మంది సిబ్బంది వరదలో చిక్కుకున్నారు. వరద ఉధృతి కావడంతో బయటికి రాలేక చిక్కుకోవడంతో అందులో ఒకరు మానేరు నదిలో గల్లంతై కొట్టుకొని పోయి చిన్నబోలాల వద్ద మానేరు ఒడ్డుకు సురక్షింతంగా బయటపడడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈవిషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హుటా హుటిన మానేరు వద్దకు చేరుకొని స్పీడ్‌బోట్ల సహాయంతో మిగతా కూలీలను రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టారు. ఈసహాయక చర్యల్లో పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, పుట్ట శైలజ, డిసిపి వైభవ్ గైక్వాడ్‌లున్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**పునరావాస కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలి**

**ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా పటిష్ట చర్యలు**

**లోతట్టు ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**అత్యవసర సమయంలో కంట్రోల్‌రూం నెం.7995070699**

**డివిజనల్, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి, జూలై 27(మనంప్రతినిధి): జిల్లాలో భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. ఎడతెరపి లేకుండ కురుస్తున్నా వర్షాలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా,డివిజన్ ,మండలస్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి, పార్వతి బ్యారేజీ ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వస్తుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముంపు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలో ముంపుకు గురైన ప్రజలను సమీపంలో గల జి.పి.లలో, ప్రభుత్వ భవనాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడకు తరలించాలని, పునరావాస కేంద్రాలలో త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలు, వైద్య సదుపాయాలతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది అందరూ స్థానికంగాఉండాలని, ముంపు ప్రాంతాలలో పర్యటించాలని ప్రజల మధ్య ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కోన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయితీ రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లయితే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. జిల్లా ఉన్న చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, చెరువుల, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు వంకల వద్ద మత్తడి పొంగిపోర్లే ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు 24గంటలు పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ,ఆస్థి,జంతు నష్టం జరుకకుండా ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అత్యవసర సమయంలో జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంనెంబర్ 7995070699 పోన్ చేయాలని కలెక్టర్ కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు అరుణ్య శ్రీ, శ్యాం ప్రసాద్‌లాల్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహాశాల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.





## మండలంలో రికార్డుస్థాయిలో 238.8మీ॥మీ

### జళకళలాడుతున్న చెరువులు..కుంటలు

### పలు గ్రామాలలో ఇండ్లలోకి చేరిన వరుద నీరు





వీణవంక-జూలై27(మనం న్యూస్): గత మూడు రోజలుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఘన్ముక్ల గ్రామం నుండి మల్లన్నపల్లి కి వెళ్లే మార్గంలో ఉన్న లో లెవల్‌క్యాజ్‌వే పై వరుద ప్రవాహానికి, అలాగే కిష్టంపేట, బొంతుపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జమ్మికుంట నుండి కరీంనగర్ కు వెళ్లే ప్రధాన రహదారిపై వరద ప్రభావం వల్ల నర్సింగపూర్ గ్రామం వద్ద రవాణా స్థంభించింది. కనపర్తి గ్రామం నుండి బేతిగల్‌కు వెళ్లే మార్గంలో వరుద ప్రభావం వల్ల గండి ఏర్పడి ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. బొంతుపల్లి గ్రామం నుండి గద్దపాక వెళ్లే మార్గంలో చెరువు మత్తడి పడింది. కిష్టంపేట, ఐలాబాద్ గ్రామాలలోని పలువురి ఇండ్లలోకి వరుద నీరు చేరింది. మానేరు వాగు ప్రవాహముతో కొండపాక గ్రామస్తులు కొంత ఇబ్బంది పడ్డారు. గత ఐదు రోజుల క్రితం కొందరు రైతులు వరి నాట్లు వేయగా వరుద దెబ్బకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇంతటి జడివాన ఎప్పుడు చూడలేదని కొందరు పౌరులు తెలిపారు. ఈ భారీ వర్షం ప్రభావం వల్ల మండలంలోని పలు గ్రామాలలో ఆరు ఇండ్లు కూలిపోయాయి.